# జిల్లా అభివృద్ధికి సహకరించండి

- పారిశ్రామిక పురోభివృద్ధికి తోడ్పాటివ్వండి
- మౌళిక సదుపాయల, మానవ వనరుల అభివృద్ధి మీ బాధ్యతే
-ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు



5 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 28, జూన్ 2024




# ఇందిరమ్మ రాజ్యస్థాపనే ధ్యేయం







- అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం
- ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలకు కట్టుబడే ఉంది
- ఆగస్టుకు ముందే రుణమాఫీ
- మిషన్ భగీరథ పేరుతో బిఆర్ఎస్ వేలకోట్లు దండుకుంది.
- రూ.70 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన గత పాలకులు
- సీతారామ జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం
- కొత్తగూడెంను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం
- రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి
- హాజరైన మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, పొంగులేటి




కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)- ప్రజా ఆకాంక్షలు, కోర్కెల మేరకు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో రూ128.48 కోట్ల అభివృద్ధి పనులకు అయన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోస్టాఫీస్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు.



2 లో..

## వరదల్లో ప్రభుత్వం చేసే ప్రతి సహాయం

# ప్రజల్లో మనోధైర్యాన్ని నింపాలి

-ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




2 లో..

కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)- వరదల్లో ప్రభుత్వం చేసే ప్రతి సహాయం ప్రజల్లో మనోధైర్యాన్ని నింపాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ మొదటి పంప్ హౌస్ 1 ట్రయల్ రన్ ను ప్రారంభించిన తుమ్మల



5 లో..

# ఇందిరమ్మ రాజ్యస్థాపనే ధ్యేయం



అమృత్ పథకంలో భాగంగా రూ.124.48 కోట్ల మంచినీటి పథకం రూ.4 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల పనుల భూమి పూజ పూర్తయ్యిందని, త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో ప్రజలు పెద్ద ఎత్తున దగా పడ్డారని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఏవైతే హామీలను ఇచ్చామో వాటిని తూచా తప్పకుండా పాటిస్తామని, ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలవుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయదని, రైతు భరోసా ఇవ్వదని కొందరు పనిగట్టుకుని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, ఆరునూరైనా ఆగస్టు కంటే ముందే రుణమాఫీని అమలు చేసి తీరుతామన్నారు. విధి విధానాలు ఖరారైన మరుక్షణమే రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని, ఇది కేవలం ప్రజల కోసమే పనిచేస్తుందని తెలిపారు. రూ.125 కోట్లతో అమృత్ పథకం కొత్తగూడెంలో అవసరం ఉందంటే గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన భగీరథ పేరుతో ఏం చేసిందని ప్రశ్నించారు. కేసిఆర్ రూ.42000 కోట్లను ఖర్చుపెట్టినట్లు చూపించి వేల కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నీటి యద్దడి ఉందని, భువనగిరి, ఆలేరు, భద్రాద్రి కొత్తగూడెం లాంటి ప్రాంతాల్లో నీరు లేక ప్రజలు అల్లాడి పోతున్నారని, మొన్నటికి మొన్న ట్యాంకర్ల ద్వారా ప్రజలు నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అనేక పథకాలు పేరుతో కేసిఆర్ రూ.70 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రప్రజల నెత్తిన అప్పులు కుంపటి పెట్టారన్నారు. సీతారామ ప్రాజెక్టు పేరుతో అశ్వాపురం మండలంలో నిర్మిస్తున్న పథకం రూపురేఖలు మార్చి ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని అమాంతం పెంచేశారని, రూ.9 వేల కోట్లను ఖర్చు చేసిన గత పాలకులు ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి కమ్మం జిల్లాతో పాటు నల్గొండ ఇతర జిల్లాల్లో భూములను గోదావరి జలాలు తడుపుతాయని, అయితే సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట తదితర నియోజక వర్గాలకు పెద్దగా లాభం చేకూరదం లేదని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తమ దృష్టికి తీసుకొచ్చారని, అసరరమైతే అదనపు కాల్వలు నిర్మించి కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు నీరందేలా కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వాపురం వద్ద పంప్ హౌస్ ఫేస్ 1కు ట్రైల్ రన్ నిర్వహించారని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్తగూడెం- పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు తమ దృష్టిలో ఉందని, దానిని పరిష్కరిస్తామని, బైపాస్ రోడ్లు కోసం అటవీ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపడతామని, కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు స్టేజ్ 1,2,3,4 లు మూతబడి ఉన్నాయని, నీళ్లు, బొగ్గుతో పాటు తదితర వనరులు అందుబాటులో ఉన్న మూలంగా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా ప్రాంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా ఐటి హబ్ ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరపబోతున్నామని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గ ప్రాథమిక అవసరాలను తీరుస్తూ మానవవనరులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తామని చెప్పారు.వ్యవసాయ, మార్కెటింగ్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు మంత్రిగా కొనసాగే అవకాశాన్ని ప్రజల తనకు కల్పించారని, తాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసి ప్రారంభించానని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్ ఫెస్ 1ని ప్రారంభించామని,ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలలో సశ్యశ్యామలంగా మారేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. విజయవాడ నుండి హైదరాబాద్ వరకు 6 లైన్ల జాతీయ రహదారి అనుమతులు వచ్చాయని, విజయవాడ నుండి జగ్దల్ పూర్ వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభిస్తామని, కొత్తగూడెం నుండి వలిగొండ నేషలన్ హై వే పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. కొంత ఆలస్యమైనప్పటికీ రైతు భరోసా డబ్బులు అర్హుల ఖాతాల్లో జమవుతాయని, ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయం పరంగా కొత్తగూడెం జిల్లాను పరుగులు పెట్టిద్దామని, పామాయిల్ కు కేరాఫ్ అడ్రస్ కొత్తగూడెం గా మారుద్దామని, ఇందు కోసం జిల్లాలోని అధికారులంతా సమన్వయంతో మందుకు పోతూ అంతా కలిసికట్టుగా పనిచేద్దామన్నారు.జిల్లా ఇంచార్జ్, రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా పోరాటాల జిల్లా అని అన్నారు. భూమి పూజ చేసిన మంచినీటి పథకాన్ని ఆదారు నెలల్లో పూర్తి చేసి ప్రజల చెంతకు చేరుస్తామని చెప్పారు. విజయవాడ నుండి హైదరాబాద్ వరకు జాతీయ రహదారి పనులకు కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ ఘట్కారితో చర్చించి అనుమతులు తీసుకున్నామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. హైదరాబాద్ నుండి భద్రాచలం వరకు రూ.20200 కోట్లతో మరో జాతీయ రహదారి ఏర్పాటు చేస్తామని, దాని పలుకు కూడా త్వరలో ప్రారంభంకానున్నాయని తెలిపారు. ఇందిరమ్మ, ఇల్లు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరసా అర్హులందరికీ చేరుతాయని, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కొందరు తప్పుడు ప్రచారాలు మొదలు పెట్టారని, దానిని ప్రజలు నమ్మొద్దన్నారు. పంచాయితీరాజ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రీ డిజైన్





పేరుతో గత పాలకులు సీతారామ పేరు మార్చి వ్యయం పెంచేశారని, రూ.9 వేల కోట్లు వెచ్చించి బూడదలో పోసిన పన్నీరులా చేశారని అన్నారు. మాయమాటలతో ప్రజలను పదేళ్ల పాటు మోసం చేసిన బిఆర్ఎస్ కు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, రాష్ట్రలోని ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ రాజ్య ఫలాలు అందుతాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏలు కోరం కనకయ్య, రాందాస్ నాయక్, డా. తెల్లం వెంకట్రావు, ఎంఎల్ సి పచ్చిపులుసు నవీన్ (తీన్మార్ మల్లన్న), జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీ నారాయణ, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మున్సిపల్ కమీషనర్ శేషాంజన్ స్వామి, ఇంజనీర్లు రవికుమార్, రాము, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మిత్రపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వరదల్లో ప్రభుత్వం చేసే ప్రతి సహాయం ప్రజల్లో మనోధైర్యాన్ని నింపాలి -ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



వరదల సంసిద్ధత, సహాయక చర్యల పై గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి, మంత్రి రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్,కార్పొరేషన్, జౌలీ, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. మొదటగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వరదల పై ముందస్తు తీసుకున్న జాగ్రత్తలు, చేపట్టిన చర్యలను మంత్రులకు వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ వరదల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకూడదని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఉన్న అధికారులు అందరికీ వరదల పట్ల అందరికీ అవగాహన ఉందని, దానికి తగినట్టుగా యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొనిగత ప్రభుత్వం కంటేమెరుగైన సౌకర్యాలు సేవలు ప్రజలకు అందించాలని మంత్రి తెలిపారు. వరదలను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, తగినన్ని లాంచీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించదని ఆయన తెలిపారు.అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోడ్లు భవనాల శాఖ,



పంచాయతీరాజ్ శాఖలు అప్రమత్తంగా ఉంటూ డ్రైనేజీలు, రహదారులకు త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా వరదలు వచ్చినప్పుడు సీజనల్ వ్యాధులు నుండి ప్రజలను కాపాడేందుకు చేపట్టవలసిన చర్యలను ఆరోగ్య శాఖ దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు వరదలపై ప్రజలను సమన్వయ పరచాలని తెలిపారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల ప్రాణ నష్టం ఆస్తి నష్టం రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏదైనా విపత్తు సంభవించినప్పుడే మనలోని సమర్థత బయటపడుతుందని, వరదలు ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగంసంసిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచలం రామాలయ పరిసరాలలో వరద నీరు చేరకుండా నీటిని గోదావరిలో ఎత్తిపోసేందుకు తగిన మోటర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను



ఆదేశించారు. వరద ప్రభావతి ప్రాంతంలో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు అధికారులు పై అధికారుల ఆదేశాల కోసం చూడకుండా సత్వరమే నిర్ణయాలు తీసుకొని ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని మంత్రి కోరారు. పోలీస్ శాఖఅప్రమత్తంగా ఉంటూవరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, ఆహార పదార్థాలు అందించడం చేయాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు కూనంనేని సాంబశివరావు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ చింతపండు నవీన్, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వే ణుగోపాల్, ఐటీడీఏ పీవో రాహుల్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న చేపల పెంపకంపై శిక్షణ

**అధునాతన సాంకేతికతను వినియోగించుకుంటే ఎన్నో లాభాలు..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మత్స్య పరిశోధన స్థానం పాలేరు గ్రామంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయంలో 5రోజుల శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. శిక్షణ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% మత్స్య పరిశోధనలో షెడ్యూల్ కులాల వారికి కల్పిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీనియర్ శాస్త్రవేత్త శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో" రీ సర్కులేటరీ ఆక్వాకల్చర్ సిస్టం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం" అనే అంశంపై సూర్యాపేటకు చెందిన 25 మంది రైతులకు వివరించారు. శాస్త్రవేత్తలు జి గణేష్ , బి రవీందర్ రీసెర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం యొక్క భవిష్యత్తు ప్రాముఖ్యత లాభనష్టాలు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.

## విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి



**పాఠశాలల్లో మిగిలిన పనులను వేణు వెంటనే పూర్తి చేయండి : జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**కమల్ రాజుకు వినతిపత్రం అందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 27 :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సాధారణ తనిఖీలో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గురువారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరును తెలిపే ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యా బోధన వివరాలను పరిశీలించారు. తరగతి గదులను కలయ తిరుగుతూ విద్యార్థినిలతో మాట్లాడారు. అవసరమైన మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాళ్లకు ఉన్నత పాఠశాలలో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .మండలంలో మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పి ఆర్ డి ఈ కి సూచించారు.అనంతరం విద్యార్థులతో మాట్లడి విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రయివేట్ స్కూల్ కి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధికంగా జాయిన్ అవ్వడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పలు సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ ,జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరకోపు ప్రసాదు , మాజీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు, ఎస్.కె అఫ్రోజ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరైనారు.

## ఆదివాసీ విద్యార్థులకు దుస్తుల వితరణ..

**వితరణలు కొనసాగిస్తున్న పుష్పాల సాయం..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్27)మండలం పరిధిలోని ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు అడవిలో నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజన కుటుంబాల విద్యార్థులకు చేతన ఫౌండేషన్ గురువారం దుస్తులను వితరణ చేశారు.గతంలో సింగరేణి ఎస్సై పని చేసి ప్రస్తుతం ఖమ్మం రూరల్ ఎస్సైగా పని చేస్తున్న పుష్పాల రామారావు ఆదివాసీలపై ఉన్న మమకారంతో ఊటవాగు ఆదివాసీ బిడ్డల పరిస్థితిని చేతన పౌండేషన్‌కు వివరించగానే వారు స్పందించి గిరిజన విద్యార్థులకు కొంగర రామచంద్రరావు ఆర్థిక సాయంతో దుస్తులను అందజేశారు.గతంలో సైతం చేతన పౌండేషన్,ఎస్సై పుష్పాల రామారావు చొరవతో ఆదివాసీలకు దుప్పట్లు పంపిణి చేసింది.మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించటానికి సిద్దంగా ఉన్నట్లు పౌండేషన్ సభ్యులుతెలిపారు. ఈకార్యక్రమంలో చేతన పౌండేషన్ సభ్యులు దొడ్డ సీతారామయ్య, కొంగర పురుషోత్తం,చంద్రకాని నవీన్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం..

**మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉంచండి..సింగరేణి సిఐ తిరుపతి రెడ్డి**

**మాదకద్రవ్యాలకు యువత అలవాటు పడకూడదు.. సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరెడ్డి**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్ 27)మండలం కేంద్రంలోని పోలీసులు,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రెలి నిర్వహించినారు.మాదకద్రవ్యాల జోలికి వెళ్లి తమ విలువైన తమ జీవితాలు నాశనం చేసుకోకండి.పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని,వారు విలువైన జీవితాన్ని కాపాడుకునేటట్లు చూసే బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసై తిరగటం వలన సమాజంలో తల్లిదండ్రులకు చెడ్డ పేరు వస్తుందని సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం పోలీస్ శాఖ,ఎక్సైజ్ శాఖ,ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగ సీఐ తిరుపతిరెడ్డి, తాసిల్దార్ సంపత్ కుమార్,ఎస్ ఐ రాజారాం,మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన కొందరు యువకులు జైలు పాలు అవుతుండగా,మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.వారి కుటుంబాలు దీనావస్థితికి చేరుకుంటున్నాయని వారన్నారు.అనంతరం విద్యార్థుల చేత మాదకద్రవ్యాల వాడకాన్ని వదిలేయాలని వాటికి దూరంగా ఉండాలని విద్యార్థుల విద్యార్థులకు వ్యతిరేకత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలు నియంత్రణే లక్ష్యంగా సింగరేణి మండలం ముందు ఉంటుందని ఆయన అన్నారు.తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు విక్రయించే గ్యాంగుల పైన ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు.కోకాయన్,హెరాయిన్ లాంటి డ్రగ్స్ గంజాయి విక్రయించే వారిపై సమాచారం సేకరించి వారిపై నిగ్గా పెడతామన్నారు.మత్తు పదార్థాలపై ప్రజలలో సింగరేణి(కారేపల్లి)పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన.. ర్యాలీ సింగరేణి మండలంలో విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు.తల్లితండ్రులు సైతం ఇంట్లో పిల్లలు పెడదారులలో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు.డ్రగ్స్ గంజాయి గుట్కాలు మత్తు పదార్థాలపై ప్రజలు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.సింగరేణి మండలంలో మాదకద్రవ్యాల రహితగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మత్తు విక్రయాల గురించి సమాచారం తెలిస్తే 100 నెంబరుకు కాల్ చేసి సమాచారం,ఇవ్వాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో,సింగరేణి ఎస్సై ఎన్ రాజారాం,ఎక్సైజ్ ఎస్సై,వసంత లక్ష్మి,మండల వైద్యాధికారి సురేష్,కేజీబీవీ ప్రిన్సిపాల్ ఝాన్సీ లక్ష్మి, జూనియర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్,అడపా పుల్లారావు, పోలీసు సిబ్బంది రమేష్, వెంకన్న, శంకర్, శివ, నరేందర్, శంకర్, ఎక్సైజ్ హెడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన సింగరేణి మండలం నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లిజూన్27) కారేపల్లి క్రాస్ రోడ్డు ఎస్కే మీరా టెంట్ హౌస్ యజమాని చిన్న కూతురి వివాహానికి సింగరేణి మండలం కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు అభిమానులు స్నేహితులు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు.సింగరేణి షాదిఖాన ఛైర్మెన్ షేక్ షఫీ,సింగరేణి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్(టోనీ),గూగులోత్ భీముడు,ధరావత్ వినోద్, షేక్ తోహీద్ మద్దెబోయిన మల్లేష్,మండల కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాష్, బీఆర్ఎస్ సింగరేణి వార్డు సభ్యులు ఎస్కే గౌసుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10 లక్షలు పనులు వెంటనే పూర్తి చేయాలి

**జెడ్ పి పి సీఈవో ఎస్. వినోద్ ఆకస్మిక పర్యటన**

**పి హెచ్ సి, ఎంపీడీవో కార్యాలయాలను పరిశీలిన**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ సిఇఒ ఎస్. వినోద్ పెనుబల్లి మండంలో ఆకస్మికంగా పర్యటించారు. గురువారం అడవి మల్లెల గ్రామంలోని లంక సాగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ని సందర్శించారు. పీహెచ్సీ సెంటర్లో గర్భిణీలు, వృద్ధులు,వికలాంగులకు సౌకర్యవంతంగా అధునాతన పద్దతిలో నూతనంగా నిర్మించిన టాయిలెట్స్ సీఈవో పరిశీలించారు. డిఎఫ్ఎంటి నిధుల కింద మంజూరై మిగిలిన రూ.10 లక్షలు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పిహెచ్సి వైద్య అధికారిణి డాక్టర్ సౌమ్య, ఏఈ సాయి లను ని ఆదేశించారు. పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు సమస్యలపై ప్రజలు సమర్పించిన ప్రజాపాలన దరఖాస్తులను సత్వరమే పూర్తి చేయాలని ఎంపీడీవో అన్నపూర్ణను ఆదేశించారు.

## దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** బానోతు సీతారాములు దశదిన కర్మకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రముఖులు హాజరయ్యారు. పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన శ్రీ చంద్ర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బానోతు జగన్ తండ్రి భానోతు సీతారాములు 17వ తేదీన మృతి చెందారు. వారి దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోమరాజు సీతారామారావు పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు మేకతొట్టి కాంతయ్య, బొర్రా కోటేశ్వరరావు, కుక్క శ్రీను, గోగినేని రమేష్, గోదా రామారావు, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, పాల్గొని బానోతు సీతారాములుకి నివాళ్లు అర్పించారు.

## భూముల రిజిస్ట్రేషన్ ధరలనుపెంచేనిర్ణయాన్ని ఆపాలి

**సిపై.పుల్లయ్య.కంకణాల.యలదండి.డిమాండ్**

**వైరా.సూర్యమేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నుండి వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ ధరలను పెంచాలని నిర్ణయం తీసుకోవడాన్ని తక్షణమే విరమించుకోవాలని సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి వై పుల్లయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు, పార్టీ వైరా మండల కార్యదర్శి ఎలదండీ బాబు గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు.వ్యవసాయేతర భూముల ధరలను పెంచడం వలన సామాన్య, మధ్యతరగతి, చిరోద్యోగులు భరించలేరని, భారాలు మోపడం సరికాదని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలు గడిచినాయని 6 గ్యారంటీలలో మహిళలకు నెలకు రెండూవేల ఐదువందలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు నోచుకోలేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకుఉచిత మోటారు బైక్ లు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను అమలుకు పూనుకోవాలని వారు డిమాండ్ చేశారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్య మానవులు భరించలేని స్థితిలో ఉన్నారన్నారు.ప్రైవేట్ పాఠశాల్లో వసూళ్లు చేస్తున్న అధిక ఫీజులను ప్రభుత్వం అరికట్టాలన్నారు.

# భవిష్యత్తు దిక్సూచి గురువు : దొడ్డావరప్రసాద్





**వైరాసూర్యమేజర్ న్యూస్ :** విద్యార్థుల మరియు తల్లిదండ్రుల మన్ననలు పొంది, వారి మనసులలో చిరస్థాయిగా నిలిచిన వారే నిజమైన ఉపాధ్యాయులని, అటువంటి వారు ఇప్పటి వరకు ఈ పాఠశాలలో పనిచేయడం పాఠశాల విద్యార్థుల అదృష్టం అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు పేర్కొన్నారు..నూతనంగా ఈ పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయినిఉపాధ్యాయులకు ఇలాగే పని చేసి విద్యార్థుల మరియు పాఠశాల అభ్యున్నతికి పాటుపడతారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వైరా నందు గత సంవత్సరము మరియు ఈ సంవత్సరం జరిగినటువంటి బదిలీలు మరియు ప్రమోషన్లలో పాఠశాల నుంచి బదిలీ కాబడిన వారికి అదేవిధంగా రామకృష్ణ స్కూల్ అసిస్టెంట్ (గణితం), మాధవరావు స్కూల్ అసిస్టెంట్( %దీూ% ), తులశమ్మ స్కూల్ అసిస్టెంట్ (%దీూ%)రోజ్ మేరీ మరియు ఇదే పాఠశాలలో డెప్యుటేషన్ పై పనిచేసి ప్రమోషన్ పై వెళ్ళిన దొడ్డా వర ప్రసాద్ (సోషల్), షఫీ,కవిత లకు ఈరోజు పాఠశాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు సమక్షంలో ఘనంగా సన్మానించుకొని వీడ్కోలు తెలపడం జరిగింది. ఈ వీడ్కోలు సమావేశానికి అధ్యక్షత వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మాధవరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో కొత్తగా చేరినటువంటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల లకు కూడా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మిగిలిన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, భాస్కరరావు, వెంకటేశ్వరరావు, సీతారామారావు పద్మావతి, నీలవేణి,అనిత, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్టాఫ్ సెక్రెటరీ కృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒక సన్మాన గ్రహీత అయిన దొడ్డా వర ప్రసాద్ సార్ గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన ముగ్గురు విద్యార్థులకు వెయ్యి నూటా పదహారు రూపాయలు లతో పాటు మెమెంటో ను స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఇస్తానని ప్రకటించారు

# ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలి

**సిపిఎస్ విధానం రద్దు చేయాలి**
**పాఠశాలల్లో స్కావెంజర్ ను నియమించాలి**
**పదోన్నతుల అనంతరం ఖాళీగా ఉన్న పోస్టులను ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి**
**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**





**బోనకల్, జూన్ 27 సూర్య (మేజర్ న్యూస్ ):** ప్రభుత్వ బడుల బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు సమాజం బాధ్యత వహించాలని ఆ దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జానకీపురం, రావినూతల, బోనకల్ ఉన్నత పాఠశాలలను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్ ను నియమించాలని, ఉపాధ్యాయ పదోన్నతుల అనంతరం ఖాళీగా ఉన్న పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించి త్వరితగతిన భర్తీ చేయాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, కేజీబీవీ లలో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యా విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో విద్యార్థులు ఆంగ్లంలో సంపూర్ణంగా మాట్లాడేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రావినూతల ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు రమాదేవి జిల్లా కోశాధికారి వల్లకొండ రాంబాబు నాయకులు సదాబాబు, ఎన్ వీరబాబు, మండల అధ్యక్షులు బి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ , బీసీ వెల్ఫేర్ రాష్ట్ర నాయకులు లెవిన్ స్టన్, శివకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తూము ప్రకాశరావు ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు**



**బోనకల్, జూన్ 27 సూర్య (మేజర్ న్యూస్ ):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడి తన సర్వస్వాన్ని పేదల కోసం అంకితం చేసిన అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కలకోట, రాయన్నపేట గ్రామాల్లో సిపిఐ సీనియర్ నాయకులు అమరజీవి తూము ప్రకాషరావు 41వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ముందుగా రాయన్నపేట గ్రామంలో అమరజీవి తూము ప్రకాష్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి కలకోట గ్రామంలో ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. 1987 సంవత్సరంలో మృతి చెందిన ఆయన సహచరుడు కలకోట మాజీ సర్పంచ్ యంగల రాములు స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కలకోట,రాయన్నపేట, ఆళ్లపాడు, మోటమర్రి, బ్రాహ్మణపల్లి, రాపల్లి మల్లవరం, సిరిపురం తదితర గ్రామాల్లో భూ పోరాటంలో పాల్గొని వందలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర ప్రకాష్ రావుకి ఉందన్నారు. కలకోట నుండి రాయన్నపేట, ఆళ్లపాడు, మోటమర్రి గ్రామాలకు రోడ్ల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. 1969 సంవత్సరంలో వచ్చిన దివిసీమ తుఫాన్ దాటికి కలకోట గ్రామం కొట్టుకుపోయినప్పుడు ఆయన సహచరులు కొంగర అప్పయ్య , చర్చి ఫాదర్ బాల ఆంటోను సహకారంతో అప్పటి సీపీఐ శాసనసభాపక్ష నాయకులు మహమ్మద్ రజబ్ అలీ నిధులతో కలకోట ఎస్సీ కాలనీ నిర్మాణానికి పూనుకున్నారని ఆయన తెలిపారు. కలకోట గ్రామంలోని చేపల చెరువును దళితులకు దక్కించేందుకు తన సర్వసాన్ని త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు. ఆయన చరిత్రను నేటి యువత అధ్యయనం చేసి ఆయన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు సతీమణి మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ, బతినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, సభ్యులు నీరజ, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు బొమ్మనేని హనుమంతరావు, యంగల ఎలేష్ , ఏలూరు పూర్ణచంద్రరావు, మరిదు ఈశ్వరమ్మ , తోటపల్లి ఆనందరావు, వల్లభైన వీరభద్రం, మాతంగి శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు యంగల ఉజ్వల చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఈరోజు భాసితి నగర్ గ్రామంలో, గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 10 కుటుంబాలకు చెందినవారు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలోకి టిపిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీ రామ్ రెడ్డి గోపాల్ గారు మరియు మండల కాంగ్రెస్ కమిటీ వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా టిపిసిసిజనరల్ సెక్రెటరీ శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన పథకాలను, అధికారం వచ్చిన వెంటనే మాట ఇచ్చిన ప్రకారం అమలు చేస్తుందని, రెండు లక్షల రుణమాఫీ చేయడం రైతన్నలకు చాలా మేలని, ఇంకా అనేక సంక్షేమ పథకాలను త్వరలోనే ప్రతి ఇంటికి చేరుతాయని దీనివల్లనే రాష్ట్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు, అలాగే భాసితి నగర్ లో చేరిన టిఆర్ఎస్ చెందిన జక్కుల పూజిత వార్డు మెంబర్ జక్కుల శివ లీల వార్డ్ మెంబర్ జక్కుల అప్పారావు, జక్కుల కృష్ణ, జక్కుల అప్పయ్య, రవి, బాబు గుంటి లింగయ్య, గుంటి సుధీర్, సుధాం, జక్కుల ముత్తమ్మ , దారావత్ మంగీలాల్ చేరినందుకు అభినందనలు తెలుపుతూ, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని, కార్యకర్తలకు అండగా ఉంటామని, అందరు కలిసి సమిష్టిగా రాబోయే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, సొసైటీ సభ్యులను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా నాయకులను కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీపీ సునీత రామదాస్ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య గబురు నాయక్ సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరి కోళ్ళ సైదులు మాజీ సర్పంచ్ ధారావత్ బాలు నాయక్ బత్తుల కృష్ణ, జక్కంపూడి శ్రీను, కిషన్, శ్రీను, లావుడియా వినోద్ తదితరులు పాల్గొన్నారు

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జక్కుల సైదులు-దేవకమ్మల మనవ రాలు, జక్కుల వెంకటనారాయణ- ఉమ శ్రీల కూతురు చి. మనస్విని కు పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం ఫంక్షన్ హాల్ లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిన్నారి ని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అక్కడకు విచ్చేసిన యాదవ కుల బంధువులును ఆప్యాయంగా పలకరించి న సందర్భంలో గొర్రెల స్కాం ప్రస్తావన గురించి మరియు కట్టిన డిడిల ప్రస్తావన గురించి మాట్లాడుతూ దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వీటి పై విచారణ కొనసాగుతుందని, జిల్లాల రిపోర్టులు ఏసీబీ ఈడి శాఖలు పరిశీలిస్తున్నాయని, విచారణ తదనంతరం గొర్రెల స్కాంపై ఒక క్లారిటీ వస్తుందని, దీని వెనకాల ఉన్న అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులను కూడా విచారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విచారణ అనంతరం కురుమ యాదవులకు రుణాల ప్రక్రియను ప్రభుత్వం వేరే తీరుగా ప్రకటించే అవకాశం ఉందని, ప్రస్తుతం డీడీల డబ్బులు తిరిగి తీసుకోవచ్చని వాటికి సంబంధించిన ఆధార్, పాస్ బుక్, డబ్బులు కట్టిన రసీదు, జిరాక్స్ మరియు దరఖాస్తును జిల్లా పశుసంవర్ధక శాఖ శాఖ కార్యాలయంలో ఇచ్చినట్లయితే డబ్బులు మీ ఖాతాలో జమ చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల బ్రహ్మయ్య, మురారి నర్సయ్య, దేవరాజు, శీలం పుల్లయ్య పచ్చిపాల నరేష్, మార్గం లక్ష్మీనారాయణ, బుర్ర ముత్తయ్య రసాల మోహన్ రావు తదితర యాదవ బంధువులు పాల్గొన్నారు

## బండారు.పుల్లయ్య కుటుంబాన్ని ఓదార్చిన ప్రముఖులు...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** స్థానిక మండలకేంద్రంలో గల సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు బండారు.పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే.గురువారం నిర్వహించిన పుల్లయ్య దశదిన కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షులు,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు, నాయకులు, పార్టీ నాయకులు,లాయర్లు హాజరై పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లయ్య కుమారుడు బండారు.రాధాకృష్ణ,మనుమడు అడ్వాకేట్ బండారు.నరేష్ లను పలువురు ఓదార్చారు.నివాళులు అర్పించిన వారిలోబార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నెరెళ్ల.శ్రీనివాసరావు, సుద్దాల.వెంకటగుప్త, సన్నే. ఉదయ్ ప్రతాప్, కురుమ సంఘం జిల్లాఅధ్యక్ష కార్యదర్శి చిన్నం. మల్లేశం, పగడాల. మధు, మాయర. గంగయ్య, తుస్సాకుల. లింగయ్య, వివిధాపార్టీలకు చెందిన పార్టీ నాయకులు, ఎర్ర.బాబు, ఆత్మకమిటి చైర్మన్ కోసూరి.శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుమ్మ.రోశయ్య, నరసింహారావు, నెల్లూరి.కొటేశ్వరావు, దొంగల. సత్యనారాయణ,, పుల్లయ్య,శేషగిరి, నరేంద్ర నాయుడు,కొల్లి.సుధాకర్,లాల్ బహుదూర్, తుప్పతి.శ్రీను,బండారు.మధు,లాయర్లు కమటల.కిషోర్,వెంకటనారాయన పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సహకరించండి




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం ఎంతో చైతన్య వంతమైన జిల్లా అని, ఈ జిల్లాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేసి సహకరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గత పాలకుల చేతిలో ఘోరంగా దెబ్బతిన్న ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏరికోరి తెచ్చుకున్నారని, ఈ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు కోర్కెల మేరకు పనిచేయాలని కోరారు. జిల్లా అన్ని రంగాల్లో పూర్తిగా అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వం చొరవ చూపి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాల్సిన వసరం ఉందన్నారు. కొత్తగూడెం-పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతు కార్పేరేషన్ ఏర్పాటు చేయాలని, ఇలా చేయడం ద్వారా ప్రజలు మేలు చేకూరడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పాల్వంచ కేంద్రంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తిని ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం, పాల్వంచలలో నెలకొన్న సర్వే నెంబర్ల సమస్యకు పరిష్కారం చూపాలని, సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెంకు ఎలాంటి ఉపయోగం లేదని, దీనిని ఇరిగేషన్ మంత్రికి కూడా వివరించామని, ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలలు ఈ జిల్లాలోని భూములను కూడా తడిపేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలని, దీనిపై తమకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. అదే విధంగా సింగరేణి బొగ్గు గనులు, అనేక పరిశ్రమలు ఉన్న ఈ జిల్లాలో ఐటి హబ్ అవసరం ఎంతైనా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకోవాలని, ఐటి హబ్ ఏర్పాటుకు సింగరేణితో చర్చిస్తే సమస్య తీరుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి రోడ్ల సమస్యలు తీరడం లేదని, బైపాస్ రోడ్లు ఏర్పాటు చేయం ద్వారా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని, ప్రస్తుతం చిన్నపాటి ట్రాఫిక్ సమస్య తలెత్తినా గంటలకొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయని, వేదికపై ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆర్అండ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని, మానవ వనరుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దీంతో స్పందించిన భట్టి అన్ని విధాలుగా, అన్నిరంగాల్లో ఈ జిల్లా ముందంజలో ఉండే విధంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు డా.తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, ఎంఎల్ సి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న), జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ మొదటి పంప్ హౌస్ 1 ట్రయల్ రన్ ను ప్రారంభించిన తుమ్మల



అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్) - ఆగస్టు మాసంలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు వద్ద పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంప్ హౌస్ ద్వారా 1500 క్యూసెక్కుల నీరు విడుదల చేయనున్నామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 4 పంపుల ద్వారా 104 కిలో మీటర్ల నీటి సరఫరాకు ప్రధాన కాలువ పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ కాలువకు ఏన్కూరు వద్ద నాగార్జునసాగర్ కాలువకు అనుసంధానం చేయనున్నామని తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 1.20 లక్షల ఎకరాలకు మొదటి విడతగా సాగునీటిని అందించనున్న ట్లు తెలిపారు.రాబోయే మూడు సంవత్సరాలలో విడతల వారీగా సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలోని 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంట్ ఇంజనీర్లు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, స్థానిక ఎంపీపీ ముత్తినేని సుజాత, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉన్నతాధికారులు, స్థానిక ఎంపీటీసీ కమటం నరేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్ ,మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహా సంకల్పమే సీతారామ ప్రాజెక్ట్

### -మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - బిఆర్ఎస్ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ మహాసంకల్ప ఫలితమే సీతారామ ప్రాజెక్టు అని అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిఆర్ఎస్ ప్రభుత్వం కలల సహకారం నెరవేరిన రోజని మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ సీతారామ ప్రాజెక్టు రూపకల్పనకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ క్రమంలోనే సీతారామ ప్రాజెక్టు నిర్మాణం నా గుండెకాయ లాంటిదని ఆనాడే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని అన్నారు ఖమ్మం నుండి కరువును శాశ్వతంగా పారదోలే దిశలో ప్రాజెక్టు పనులను శరవేగంగా పరుగులు పెట్టించి పటిష్ట ప్రణాళికను యుద్ధప్రాతిపతకన అమలు చేశారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం మహబూబ్ నగర్ జిల్లాలలో 10 లక్షల ఎకరాల్లో పచ్చని పంటలకు బంగారు బాటలు వేసిన మహానీయుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదర్శప్రాయుడని తెలిపారు. రైతులు పండించే పంటలకు చింత లేకుండా సీతారామ ప్రాజెక్టును సస్యశ్యామలం చేసి రైతుల కాళ్ల ముందు ఉంచిన ఘనత ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంది అని అన్నారు. పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలు ఖమ్మం రైతుల జీవితాలలో వెలుగులు నింపుతుందని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కలను సహకారం చేసి నేడు గోదావరి జలాలను రైతులకు శ్రీకారం చుట్టిన నాటి బీఆర్ఎస్ మంత్రులకు,నీటిపారుదల అధికారులకు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కలల సహకారానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలి

### -కచ్చెల రంగారెడ్డి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీ కార్యాలయం లో. పోడు సాగుదారుల సమస్యలపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ వలస ఆదివాసీలు ,గిరిజనేతర పేదలు, ఆదివాసి గిరిజనుల పోడు సాగుకు అటవీ శాఖ అధికారులు అడ్డుపడరాదన్నారు. ఇటీవలే అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. 2006 అటవీ హక్కుల చట్టం లోని నిబంధనలు అనుసరించి అర్హులందరికీ సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, భూముల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, వలస ఆదివాసీల పోడు భూములు సర్వే చేసి, పట్టాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా వారి గ్రామాలకు, ఇండ్లకు గ్రామపంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్లు ఇవ్వాలని, ప్రభుత్వ సబ్సిడీలు, సౌకర్యాలు, ఉపాధి హామీ పనులు కల్పించాలని,వ్యవసాయ రుణాలు ఇవ్వాలని అన్నారు. ఈ సమస్యలపై జులై 1న భద్రాచలం లో ఐటిడిఏ ఎదుట జరిగే ధర్నాకు వలస ఆదివాసీలు, పోడు సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజనేత పేదలందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, నూపా భాస్కర్, నిమ్మల రాంబాబు, మండల నాయకులు నీలం భాస్కర్ ,పగిడిపల్లి సంజీవరావు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహునికి ముడుపులు కట్టి పూజలు చేసిన తీన్మార్ మల్లన్న

### -కోరిన కోర్కెలు తీరుస్తున్న కల్పవృక్షనారసింహుడు..

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -భద్రాచలంలో కొరిన కోరికలు తీర్చే కల్పవృక్ష నరసింహ స్వామి వారిని గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ముందు మల్లన్న విజయం సాధించాలని వారి అనుచరులు కల్పవృక్ష నారసింహునికి ముడుపులు కట్టడం జరిగినది.ఎమ్మెల్సీ గా గెలిచిన తరువాత నేడు భద్రాచలం వచ్చిన మల్లన్న స్వామివారిని దర్శించి ముడుపులు కట్టి మొక్కలు చెల్లించుకోవడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రతి ఒక్కరూ బాగుండాలని, వర్షాలు సమృద్ధి గా కురిసి మంచి పంటలు పండాలని విద్య,వైద్యం వ్యవసాయ వ్యాపార రంగాలలో రాష్ట్రం ముందుకు సాగాలని స్వామి వారికి ముడుపు కట్టానని ప్రజల ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు,ఆశ్రమం నిర్వాహకులు మల్లన్నకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందించడం జరిగినది.వారితో పాటు వారి అనుచరులు సైతం స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చెరువును తలపిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

**- మురుగునీటి పక్కనే విద్యార్థులకు విద్యాబోధన**
**- అంటురోగాలు ప్రభులే అవకాశం ఉందంటూ తల్లిదండ్రుల ఆందోళన**





చంద్రుగొండ, సూర్య(మేజర్‌న్యూస్)– చిన్నపాటి వర్షానికే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చెరువులు తలపిస్తుంది. దీంతో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సైతం అంటు రోగాలు ప్రభులే అవకాశం ఉందంటూ ఆందోళన చెందుతున్నారు. చంద్రగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రెండు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులకు పాఠశాల ప్రాంగణం మొత్తం మోకాళ్ళ లోతు నీళ్లు నిలవడంతో చిన్నపాటి చెరువును తలపిస్తోంది. పాఠశాల చుట్టూ ఐదు అడుగుల మేర ఎత్తులో ఉండటంతో పాఠశాలలో నీరు ఎటు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. గత ప్రభుత్వం పాఠశాలలో నీరు నిల్వ ఉండకుండా ఉపాధి హామీ పథకం కింద రెండు భారీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసారు. ఇటీవల మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పనులు చేపట్టిన సదర్ కాంట్రాక్టర్లు ఇంకుడు గుంతలను పూడ్చివేయడంతో వర్షపు నీరు ఎటు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో మురికి నీటి పక్కనే విద్యార్థులకు చదువులు చెప్పడంతో తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి వల్ల అంటూ రోగాలు సోకే అవకాశం ఉందని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించడానికి భయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# విధులు బహిష్కరించి బైఠాయించిన మున్సిపల్ కార్మికులు.





**-పాలకవర్గం కార్మికులకుబకాయి పడిన ఏరియర్స్ సుమారు రూ 90 లక్షలు.**
**- ఐఎఫ్ టుయు, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ పాలకవర్గం గత కొన్ని సంవత్సరాలుగా చెల్లించాల్సిన ఏరియర్స్, తదితర బెనిఫిట్స్ సుమారు రూ 90 లక్షలను చెల్లించాలని ఐఎఫ్ టియు, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కార్యాలయ సింహద్వారం వద్ద బైఠాయింపు చేశారు.మున్సిపల్ కార్మికులు పిఆర్సి, పీఎఫ్, మేడే కానుక, పిఎఫ్, బకాయిలు, ఇన్సూరెన్స్ తదితర సమస్యలు సంవత్సరాలకు కొద్దిగా పెండింగ్ ఉన్నాయని అనేకసార్లు మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్య లు పరిష్కారం కాకపోవడంతో మున్సిపల్ కార్మికులు మున్సిపల్ విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో మున్సిపల్ కార్మికుల పక్షాన తెలంగాణ ప్రగతి శీలా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇఫ్టు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ పాల్గొని మాట్లాడుతూమున్సిపల్ కార్మికుల పిఆర్సి బకాయిలు, సుమారు రూ 41లక్షల 73వేలు, మేడే కానుక సుమారు రూ 13 లక్షలు, పిఎఫ్, 25 నెలల పెండింగ్ బకాయిలు, కార్మికుల వద్ద పిఎఫ్ కట్ చేసిన రూ 20 లక్షల 11,600, మున్సిపల్ కాంట్రిబ్యూషన్ 20 లక్షల 11,600 మొత్తం సుమారు రూ 90 లక్షలు కార్మికులకు బకాయి పడి ఉన్నారని, ఇవి కాక ఫస్ట్ తారీకు వస్తే రెండు నెలల జీతాలు రూ 30 లక్షల జీతం చెల్లించాల్సింది ఉందని వారు అన్నారు. జీతంతో బతికే కార్మికుల జీతాలు బెనిఫిట్స్ మున్సిపల్ పాలకవర్గం సకాలంలో చెల్లించకపోవడం వల్ల కుటుంబార్థిక పరిస్థితి చిద్రం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు బడికి వెళ్లే సీజన్ ప్రారంభమైందని వారికి కావాల్సిన నూతన వస్త్రములు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఫీజులు చెల్లించే పరిస్థితి లో వారు లేరన్నారు. దీని మూలాన కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యని మున్సిపల్ అధికారులు సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే విధులను బహిష్కరించి, యధాతథంగా ఆందోళన నిర్వహిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ ఆందోళనలో కార్మిక నాయకులు ఇఫ్టు ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు, కూనూరి వీరన్న సహాయ కార్యదర్శి వేముల గురునాథం, కార్మికులు నాయిని కృష్ణ, భారతి,మహేష్, సదా, కుమార్, చుక్క రామచందర్, వేణు, సంజీవ్, ఉమా, సంధ్య, భవార్య, నందు, ఎల్లబాయి, డి మోహన్ రావు, బోయపాతుల వెంకటేశ్వర్లు, జలంధర్ రెడ్డి, నవీన్, చందర్, కృష్ణ, దాసు, ఫిల్టర్ బెడ్ హుస్సేన్, సంజవ్ తదితరులు పాల్గొన్నారు.

## దావల్ సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు...



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) – ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మొద్దులగూడెం గ్రామవాసి, సీనియర్ రాజకీయ నాయకులు షేక్ దావల్ సాహెబ్ కుటుంబ సభ్యులను జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పరామర్శించారు. గురువారం జరిగిన ధావన్ సాహెబ్ దశదిన కర్మ (లిల్లా ) కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని దావల్ సాహెబ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రాజకీయాలలో తనదైన శైలిలో ప్రజలకు సేవ చేసిన ఘనత దావల్ సాహెబ్ ఉందన్నారు. రాజకీయాలలో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందిన ధావల్ సాహెబ్ మరణం కుటుంబ సభ్యులకే కాక గ్రామ ప్రజలకు కూడా తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడితోపాటు దావల్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# చలో హైదరాబాదును విజయవంతం చేయండి..

**-ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులతో సమావేశం..**
**-సమన్వయ కమిటీ కో కన్వీనర్ రమేష్ నాయక్..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– జులై 1న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే గోరు బంజారా జాతీయ సమ్మేళనం, ఎల్హెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండలంలోని బంజారాలు పాల్గొని విజయవంతం చేయాలని ఎల్హెచ్పిఎస్ సమన్వయ కో కన్వీనర్ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించి చలో హైదరాబాద్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోర్ బంజారా జాతీయ సమ్మేళనం గిరిజన తెగల హక్కుల కోసం గత 27 సంవత్సరాలుగా పనిచేస్తున్న నగరభేరీ అన్నారు. 500 జనాభా కలిగిన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా 10 శాతం రిజర్వేషన్ ఇచ్చేలా గత పాలకులపై ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర ఎల్హెచ్పిఎస్దని దాని స్ఫూర్తితోనే భారతదేశం వ్యాప్తంగా 18 కోట్ల మంది బంజారాలు పాల్గొని మాట్లాడే గోర్ బోలిని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చడానికి, తండాల మౌలిక సదుపాయాలు పెంచడం కోసం, గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు సాధనకై జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకు కేటాయించాలని, ఏజెన్సీ చట్టాలు అమలుకై రానున్న కాలంలో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాల సిద్ధమవుతున్నామని, వాటిని అన్నిటిని చర్చించుకునే వేదికగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి బంజారాల సమాజమంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భుక్యా చెన్నయ్య ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, ఆంగోత్ భాస్కర్, జాదవ్, బాణావత్ రామచంద్, నరేంద్ర, నాగేశ్వరావు, కమలాబాయి, దారావత్ బాసు, కౌసల్య, లక్ష్మి సావిత్రి, సురేష్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కలుపు మందు తాగిన యువకుడు మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పెనుబల్లి మండలం మండాల పాడు గ్రామానికి చెందిన గుర్రం రమేష్ (27) అనే యువకుడు అనారోగ్యాల సమస్యలను భరించలేక జీవితం పై విరక్తి చెంది బుధవారం ఉదయం కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించారు. ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. మృతుడికి ఇంకా పెళ్లి కాలేదు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

**పుల్లయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సుధీర్ రెడ్డి**





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 27 :** పట్టణానికి చెందిన కోపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆ కుటుంబాన్ని సందర్శించి గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందులో భాగంగా,కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకిరెడ్డి సుధీర్ రెడ్డి గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యం పీ టీ సీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్, మాదిరాజు లక్ష్మణరావు ,పెద్ద బోయిన దుర్గాప్రసాద్, మేజర్ గ్రామ పంచాయతీ మాజీ 9వ, వార్డు సభ్యులు,ఎస్.కె అఫ్రోజ్, చోటో తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పత్రాలు లిక్‌కు నిరసనగా పార్లమెంట్ ముట్టడి

**పార్లమెంటు ముట్టడి కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** బీజేపీ కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష పత్రాలను లిక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న తీరు చాలా దురదృష్టకరం అని కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా కార్యదర్శి జెర్రి పోతుల అంజనీ పేర్కొన్నారు. విద్యార్థి పక్షాన జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకాపు శివసేన రెడ్డి పిలుపు మేరకు పార్లమెంటు ముట్టడికి ఢిల్లీ వెళ్లి పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ కు పెద్దయెత్తున యూత్ కాంగ్రెస్ శ్రేణులు పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసినట్లు అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ధరణి దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు తమ తమ లాగిన్ లో ఉన్న ఫైళ్ల పరిశీలన త్వరితగతిన పూర్తికి ఆదేశాలు ఇచ్చి, రోజువారి పరిష్కార పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. తహశీల్దార్ల పరిశీలన తర్వాత ఆర్డీవోల లాగిన్, అక్కడి నుండి అదనపు కలెక్టర్ లాగిన్ కి వస్తాయని, ఫిజికల్ ఫైళ్ల పరిశీలన చేసి, కలెక్టర్ కు పరిష్కారానికి ఫార్వార్డ్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.



## పట్టపగలే కత్తితో బెదిరించి దారిదోపిడి

**మూడు తులాల బంగారు ఆభరణాలు అపహరణ**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్సై గిరిధర్ రెడ్డి**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** పట్టపగలే గుర్తుతెలియని దుండగులు కత్తితో బెదిరించి ఓ రైతు మెడలో నుంచి రెండు తులాల బంగారు చైను ఆరు గ్రాముల ఉంగరం బలవంతంగా బెదిరించి లాక్కొని పారిపోయిన సంఘటన గురువారం జరిగింది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రమైన తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొండ బాల బాబురావు గురువారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో తిరుమలాయపాలెం ఊరు సమీపంలో ఉన్న తన పామాయిల్ తోటకు వెళ్లి మొక్కలకు విద్యుత్ మోటార్ ద్వారా నీళ్లు పెట్టి తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో మోటార్ సైకిల్ వద్దకు వస్తుండగా చెట్ల పొదల్లో మాటు వేసి ఉన్న ఇద్దరు అగాంతకులు ముఖాలకు మాస్కులు ధరించి చేతులకు బ్లౌజులు పెట్టుకొని కత్తులు కర్రలతో వచ్చి అతని బెదిరించి మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్ లాక్కొని చేతికి ఉన్న సుమారు 6 గ్రాముల ఉంగరం ఎత్తుకెళ్లారు తన చేతిలో ఉన్న సెల్ ఫోన్ గుంజుకొని సుమారు 15 మీటర్ల దూరంలో ముళ్ళ పొదలు విసిరేసి అగాంతకులు పరారయ్యారు దీంతో బాధితుడు కొండబాల బాబురావు వెంటనే తన కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వటంతో వారు స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వటంతో స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రాంతానికి పరిశీలించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు బాధితులు కొండబాల బాబురావు ద్వారా ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అతి త్వరలోనే నిందితులను గుర్తిస్తామని రైతులైన వ్యాపారులైన మహిళలైన బంగారు ఆభరణాలు ధరించి వెళ్లకూడదని అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు.

## పంచాయతీలలో నాటే ప్రతీ మొక్కకు లెక్క ఉంటుంది

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో నిర్లక్ష్యం చేయవద్దు**





**సూర్య ప్రతినిధి/ నేలకొండపల్లి మేజర్ న్యూస్ :** పంచాయతీలలో నాటే ప్రతీ మొక్క కు లెక్క ఉంటుందని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. మండలం లోని ఆచార్లగూడెం, బైరవునిపల్లి గ్రామాలలో గురువారం నర్సరీలను పరిశీలించారు. సిబ్బంది కి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాలు పడుతున్నందున్న ప్రతీ పంచాయతీ కి ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసేందుకు కార్యచరణ ను రూపొందించుకోవాలని అన్నారు.నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని సూచించారు. మొక్కల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.నర్సరీ నుంచి వెళ్లే ప్రతీ మొక్క లెక్క లు ఖచ్చితంగా ఉండాలని అన్నారు.అనంతరం అమ్మ ఆదర్శ జరుగుతున్న పనులను పరిశీలించారు.పనులు యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేయాలని ఆదేశించారు.పనులలో నిర్లక్ష్యమును సహించేది లేదని అన్నారు. వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్ కుమార్,కె నాగేశ్వరరావు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల,కాలేజీలో నులిపురుగుల నివారణ కార్యక్రమం

**విద్యార్థులు ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించాలి**

**వైద్య అధికారి.డాక్టర్.ఆర్. శ్రావణ కుమార్**



**సూర్య, ప్రతినిధి/నేలకొండపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని టి ఎస్ ఆర్ డబ్ల్యు ఎస్ అండ్ జూనియర్ కాలేజీ లో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ హెల్త్ క్యాంపు నిర్వహిం చడం జరిగింది. అనంతరం జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.డాక్టర్ చేత పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం డాక్టర్ శ్రవణ్ కుమార్,కాలేజీ ప్రిన్సిపాల్ ప్రమీల పరిసరాలను పరిశీలించి పలు సూచనలు అందించడం జరిగింది. అనంతరం భోజనశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంతో పాటు విద్యను అభ్యసించాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నప్పుడు ప్రతి విద్యార్థి గ్రహించి ఉన్నతమైన మార్కులు సాధించాలని తెలిపారు.తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చేందుకు విద్యార్థులు కష్టపడి చదివి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి ప్రభాకర్ రావు,డాక్టర్ నిరోషా,ఎం పి హెచ్ ఈవోలు వీరన్న, చంద్రశేఖర రావు,పాఠశాల హెల్త్ సూపర్వైజర్ దివ్య, ఏఎన్ఎంలు యశోద ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంగన్వాడీ కేంద్రాల్లో నూతన విద్యా విధానం

- నాణ్యతతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తాం
- సిడిపిఓ నిర్మల జ్యోతి



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని పడమటి నర్సాపురం రైతు వేదికలో అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి స్కూల్లలో మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు అత్యంత నాణ్యతతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడానికి తెలంగాణ రాష్ట్రం కట్టుబడి ఉందన్నారు. కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదలచేసిన పూర్వ ప్రాథమిక సంరక్షణ,విద్యకు సంబంధించిన నూతన జాతీయ పాఠ్యప్రణాళిక ఆదేశాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో మార్పులు చేయుటకు ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. సులువైన బోధనా పద్ధతులను అవలంబిస్తూ 3 నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించటం ద్వారా వారిలో సమగ్రాభివృద్ధి సులభంగా, వేగంగా జరిగేలా చేయటానికి తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభించిందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా అంగన్వాడి స్కూల్లో టీచర్లకు 3 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, కొమ్ముగూడెం సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని గిరిజనేతర పేదల భూములకు రక్షణ కల్పించాలి

- పట్టాలు రాని గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.
- ఆదివాసీల వారికి కుల సర్టిఫికెట్లు ఇవ్వాలి.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి.



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – ఏజెన్సీలోని గిరిజనేతర పేదల భూములకు రక్షణ కల్పించాలని, పట్టాలు రాని గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వారికి కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులతో పాటు గిరిజనేతర పేదలు కూడా దశాబ్దాలుగా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్నారని, 20 కుంటల నుండి మూడు ఎకరాల వరకు భూములను సాగు చేసుకుంటూ, వాటిపై ఆధారపడి వారి కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, గతంలో అట్టి భూములకు ప్రభుత్వం భూమిశిస్తులు కట్టించుకునేదని, రెవెన్యూ రికార్డులలో కూడా వారి భూమి ఉండేదని, వారికి పహాని నకలు కూడా ఇచ్చేవారని, దానితో సహకార సంఘాలలో పంట రుణాలు కూడా తీసుకునే వారని, దాంతో వారి భూములకు కొంత భద్రతగా ఉండి ప్రశాంతంగా జీవించేవారని అన్నారు. ప్రభుత్వం వారికి భూమిశిస్థులు రద్దు చేయడం వలన వారి భూములకు ఎలాంటి ఆధారం లేక ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వారి భూములకు భూమిశిస్తులు కట్టించుకొని వారి భూములకు భరోసా కల్పించాలన్నారు. పట్టాలు రాని గిరిజనుల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వలస ఆదివాసీల పోడు భూములకు కూడా పట్టాలు ఇవ్వాలని, కుల సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సొమ్మొకడిది సోకొకడిది అన్న చందాగా కాంగ్రెస్ నాయకుల తీరు

- బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో గ్రామాల్లో పనులు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు ప్రచారాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్క రూపాయి ఐనా ఇచ్చిందా
- సూటిగా ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు








చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – సొమ్మొకడిది సోకొకడిది అన్న చందాగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల తీరు కనిపిస్తున్నదని అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల కొంతమంది కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మండలాల అభివృద్ధి కోసం సుమారు రూ 800 కోట్ల రూపాల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్, గ్రామాల్లో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, వంతెనలు, విద్యుత్ పోల్స్, నియోజకవర్గ కేంద్రంలో డయాలసిస్ సెంటర్, ఆర్టివో కార్యక్రమం, కోర్టు, లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, సీఎం సహాయ నిధి ద్వారా రిలీఫ్ ఫండ్ చెక్కులను, సమయానికి అందజేయడం జరిగిందన్నారు. ఇంకా నియోజకవర్గంలో సుమారు రూ 100 కోట్ల రూపాయల నిధులు శాంక్షన్ చేసి పనులు ప్రారంభించే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులను నిలుపుదల చేయాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల ముగిసిన తర్వాత ఆ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులు మేమే చేస్తున్నామని జబ్బలు తడుముకుంటున్నారని. దీన్నే సొమ్మొకడిది సోకొకడిది అన్న చందాగా వీళ్ళ తీరు ఉందన్నారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి నియోజకవర్గానికి ఒక్క రూపాయి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించిందా అని ప్రశ్నించారు. ఇటీవల చంద్రుగొండ మండల కేంద్రంలో ఎన్నికల ముందు జూలూరుపాడు రహదారికి ఇరువైపులా సుమారు రూ 3.5 కోట్ల రూపాయలతో ప్రధాన సెంటర్ నుంచి లంకల వాగు వరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పనుల ప్రారంభం కోసం ఆ ప్రాంతంలో ఆ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు.. ఎన్నికల కోడ్ రావడంతో ఆ పనులు ప్రారంభించలేదని నేడు ఆ పనులు ప్రారంభమవుతున్నాయి అంటే అది ముమ్మాటికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి ఫలితమే అన్నారు. కానీ నేడు ఆ నిధులు కూడా మేమే ఇచ్చామని చెప్పుకోవటం సిగ్గుమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన కాడి నుంచి ఇప్పటివరకు కనీసం వృద్ధులకు పింఛన్లు, ఉద్యోగస్తులకు జీతాలు, సకాలంలో చెల్లించలేదన్నారు. అలాగే ఎంతోమంది నిరుపేదలు వివాహాలు చేసుకుని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కింద మంజూరయ్యే లక్ష రూపాయలు, తులం బంగారం, కోసం వేచి చూస్తున్నారని ఇప్పటివరకు ఆ ఊసే లేదన్నారు.. గత ప్రభుత్వంలో మంజూరైన చెక్కులను పంపిణీ చేస్తూ అవి తామే ఇచ్చామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తీరు మార్చుకొని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించి నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులు మావేనని తప్పుడు ప్రచారాలు చేసుకోవడం మానేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలి

- జీవో నెం 51 రద్దు చెయ్యాలి
- మల్టీ పర్పస్ విధానం రద్దు చెయ్యాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వాపురం మండలం లోని వివిధ గ్రామ పంచాయితీ లలో కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటీ ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం స్థానిక యూనియన్ కార్యాలయంలో యెడల్లి శ్రీను అధ్యక్షతన జరిగిన మండల గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో నెం.51 నీ రద్దు చెయ్యాలని, మల్టిపోర్పస్ విధానం రద్దు చెయ్యాలని, కనీస వేతనం అమలు చెయ్యాలని ప్రతి కార్మికునికి ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ యూసఫ్, సీపీఐ మండల కార్యదర్శి, ఆనంటనేని సురేష్, ఏఐటీయూసీ మండల, అధ్యక్షుడు రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్‌సాయి, పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కినపల్లి నాగేంద్రబాబు, సిపిఐ నాయకులు మేలపుర సురేందర్ రెడ్డి, రెడ్డిబోయిన వెంకన్న, యడెల్లి శ్రీను, తిప్పరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ ప్రాజెక్ట్ ట్రైల్ రన్ లో తన్మయత్వం పొందిన తుమ్మల



**–అభినందనలు తెలిపిన కనగాల పేరయ్య.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశాజ్యోతి మంత్రి తుమ్మల లక్ష్యం అయిన సీతారామ ప్రాజెక్టును నేడు అధికారులు అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు వద్ద మొదటి లిఫ్ట్ ట్రైల్ రన్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ట్రైల్ రన్ పంప్ హౌస్ ను దగ్గర వుండి చూస్తూ తన్మయత్వం పొందుతున్న దృశ్యం నేడు మనకు సంతోషాన్ని కలిగిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కనగల పేరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ లో కీలక ఘట్టంమొదలైందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టును సంపూర్ణంగా పూర్తి చేస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మరికొన్ని ప్రాంతాలకు వ్యవసాయ, మంచినీటి బెడదకు శాశ్వత పరిష్కారం లభించనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే మాతృమూర్తి రావులమ్మ దశదినకర్మలకు హాజరైన మంత్రి పొంగిలేటి.



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృ మూర్తి రాములమ్మ దశదినకర్మలకు గురువారం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ , పౌరసత్రాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కోనమునేనిసాంబశివరావు,ఎంపీపీ ముత్తినేని సుజాత, డిసిసిబి మాజీ చైర్మన్ విజయ్ బాబు, జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఎమ్మెల్సీ మల్లన్న, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బుర్ర రాజశేఖర్ రెడ్డి, విజయబాయి, మండల కో ఆప్షన్ ఎస్.కె ఖదీర్ , ఎంపీటీసీ కం నరేష్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్, నాగేశ్వరరావు, ఓరిగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వేములపల్లి రమేష్, ఉత్తినేనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వారాంతపు సంత వేలం పాట

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రమైన టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 11:00 గంటలకు టేకులపల్లి , గోల్య తండా గ్రామపంచాయతీ లు కలిసి ఉమ్మడిగా నిర్వహిస్తున్న వారాంతపు సంత బహిరంగ వేలం పాట నిర్వహించబడునని గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి సమక్షంలో రెండు పంచాయతీల ప్రత్యేక అధికారుల అధ్యక్షతన నిర్వహించటం జరుగునని తెలిపారు. ఆసక్తి గలవారు సంత నిబంధనల ప్రకారము పాటలో పాల్గొనవచ్చునని తెలిపారు.

## కల్కి భగవాన్ క్లస్టర్ ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశానుసారం ఐకెపి ఉన్నతాధికారుల సూచనల మేరకు చుంచుపల్లి మండల కల్కి భగవాన్ క్లస్టర్ సీసీ భాగ్యమ్మ పర్యవేక్షణలో మౌనిక గ్రామ సమైక్య వెలుగువనజ్యోతి గ్రామ సమాఖ్య వివో స్వర్ణ రేఖ రోస్ లా ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ కార్యక్రమం రుద్రంపూర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మానవ శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా,వ్యాధి నిరోధకత లేకుండా ,అనేక జబ్బుల బారిన పడతాడని తెలిపారు. గుండె నొప్పి, పక్షవాతం, పుపూస రక్త పోటు, అందత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివో ఏలు, డ్వాక్రా మహిళలు, ఏం సిడి పిహెచ్ఓ, ఆశాలు, స్కూల్ టీచర్స్, విద్యార్థులు, పాల్గొని సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.

## రాష్ట్ర కౌన్సిల్ ని జయప్రదం చేయండి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – ఈనెల30న మహబూబాబాద్ పట్టణంలో జరుగు అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారము టేకులపల్లి మండల కేంద్రంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బాణోత్ ఊక్లా, రాష్ట్ర నాయకులు ఉప్పరబోయిన రాంమూర్తి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనక రామస్వామి, మాలోత్ వసంతరావు, గుగులోత్ చందర్, భూక్య సమాన్, బాణోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఎన్నికలలో ఐఎన్టియుసి ప్యానెల్ గెలుపు హర్షణీయం

**–అభినందనలు తెలిపిన వైస్ ప్రెసిడెంట్ రజాక్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో వీ.కే వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలలో ఐఎన్టియుసి ప్యానెల్ గెలవడం ఏరియా వర్క్ షాప్ ఉద్యోగుల విజయమని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. గురువారం పిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ ఎలక్షన్లలోమొత్తం 7 డైరెక్టర్ స్థానలు, ఐఎన్టియుసి ప్యానల్ ద్వారా గెలిచిన సొసైటీ డైరెక్టర్ అభ్యర్థులు ఆరుగురు అని తెలిపారు. ఐఎన్టియుసి ప్యానెల్ ద్వారా పోటీ చేసి గెలిచిన అభ్యర్థులను అభినందించారు. అలాగే ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క ఉద్యోగికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, అలాగే క్రెడిట్ సొసైటీ ఎలక్షన్ సజావుగా సాగడానికి సహకరించిన తోటి నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులందరికీ ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా అందరికీ శుభాకాంక్షలు. ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఉద్యోగులకి స్వీట్స్ పంచి హర్షం వ్యక్తం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో సొసైటీలో గెలిచిన డైరెక్టర్లు, పద్మవతి, సంఘవీర ఐమాన్స్, మెంగగని అశోక్, శ్రీకాంత్ శర్మ, బాబుదిన్, ఎస్.రామచంద్రరావు, ఐఎన్టీయూసీ నాయకులు యాకుబుద్దీన్, దుర్గ ప్రసాద్, నాగ మోహన్, కిరణ్ కుమార్, జయరాజ్, వై. ఈశ్వరరావు,ఆధార్, గొగ్గల శ్రీనివాస్, ఖాజా పాషా, కొప్పుల కుమార్, శ్రీమన్నారాయణ, కాసర్ల మోహన్, బి గోపాల్, సత్యనారాయణ, ప్రభాకర్,జడల చంద్ర శేఖర్, సారా సమ్మయ్య,గౌస్, బాబర్ పాష, అజీజ్, పి.ఆర్.సి.రెడ్డి, టిఆర్ఎస్ రాజు, రాజయ్య,, సలగంటి శీను, కలవల శ్రీనివాస్, చందులాల్, రమేష్, సుందర్ రాజ్, సిహెచ్ దేవేందర్,డి.సమ్మయ్య, లిక్కి చంద్రశేఖర్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## రామచంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి



మణుగూరు, సూర్య (మేజర్న్యూస్) – మణుగూరు కూనవరంలో సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. వీరి వెంట ఎమ్మెల్సీ తీర్మాన్ మల్లన్న. ఎమ్మెల్యే పాయం. వెంకటేశ్వర్లు. మువ్వా విజయ్‌బాబు, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మన్న, పాల్వంచ సీనియర్‌నేత యడవల్లి కృష్ణ, బాలసాని లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.

## ఒప్పంద కార్మికులకు సి.ఎం.పి.ఎఫ్ పాస్ పుస్తకాలు అందచేత

**– జి.యం జాన్ ఆనంద్**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఒప్పంద కార్మికుల 2021 సంవత్సరం వరకు జమ అయిన డబ్బులకు సంబంధించిన మొత్తం సీ.ఎం.పి.ఎఫ్ పాసు పుస్తకాలను జిఎం ఆనంద్ ఇల్లందు గురువారం ఏరియా జిఎం కార్యాలయములో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు అందరూ కూడా సీఎంపిఎఫ్ కట్టింగ్ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ఉపయోగాలు గురించి జిఎం తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం మల్లయ్య, ఏజీఎం ఈ అండ్ ఎంఆర్ వి.నరసింహారాజు, డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, డీజీఎం సివిల్ రవికుమార్, యూనియన్ నాయకులు లచ్చిరాం, యాదగిరి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సోడెం వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో గురువారం జరిగిన సోడెం వారి ఇంట వివాహ వేడుకలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన జంట నవీన్, ప్రియదర్శిని నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీపీ సోయం ప్రసాద్, జారే యువసేన నాయకులు కాక రమేష్,రవి,తదితరులు పాల్గొన్నారు.



# సికిల్ సెల్ అనీమియా పై విద్యార్థులకు అవగాహన





చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) - చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో సికిల్ సెల్ అనిమీయాపై మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని అన్నారం తండా ట్రైబల్ వెల్ఫేర్ స్కూలు, చంద్రుగొండ లోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సికిల్ సెల్



అనీమియా పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు, ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయడం వల్ల ఒక్కొక్కసారి ప్రాణాంతకం కావచ్చు అన్నారు. మానవ శరీరంలో గుండ్రంగా ఉండే ఎర్ర రక్త కణాలు సికిల్ సెల్ ఎనీమియా వల్ల కొడవలి ఆకారంలో మారి రోగికి అతినీరసం, రక్తహీనత, బాధాకరమైన ఎపిసోడ్లు నొప్పి, శరీర ఇన్ఫెక్షన్లు, దృష్టి సమస్యలు, చేతులు- కాళ్లవాపు, నీరు చేరడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, వీటిని గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించి సూచనలు సలహాలు మేరకు ఔషధాలను వినియోగించాలన్నారు. సికిల్ సెల్ అనిమియా అవగాహన కార్యక్రమాలు మండలంలో జులై 3 వరకు కొనసాగుతాయని, ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా పరీక్షలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇమామ్, శ్రీనివాస్, లక్ష్మి, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిప్యూటి సిఎం భట్టికి 35 వార్డ్ సమస్యలపై వినతి



-

**వార్డ్ కౌన్సిలర్ రుక్మంగధార్ బండారి**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - మంచినీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపనకు కొత్తగూడెం విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మంగధర్ బండారి వార్డ్‌లో ఉన్న ప్రధాన సమస్యలపై వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ వార్డులో కమ్యూనిటీహాల్‌కు రూ. 50 లక్షలు మంజూర అయి టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయి సంవత్సర కాలమవుతున్న స్థలం లేక కమిటీ హాల్ నిర్మాణం చేపట్టలేకపోతున్నామని, వార్డ్‌లో సింగరేణి స్థలాలు నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని కేటాయించి కమ్యూనిటీహాల్ నిర్మించే విధంగా అవకాశం కల్పించాలని బండారి కోరారు. ఈ కమిటీ హాల్ వల్ల చుట్టుపక్కల నాలుగు వార్డ్‌ల వారికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో గత 60 సంవత్సరాల క్రితం కూలీ లైన్ హైస్కూల్ రేకుల షెడ్డు నిర్మాణం చేసి ఉన్నారు. అప్పుడు నుండి స్కూల్ కి నూతన భవన నిర్మాణం చేపట్టక పోవడం వల్ల వర్షాకాలం మరియు ఎండాకాలం విద్యార్థిని,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, వర్షాకాలంలో గోడలు ఎక్కడ కూలీపడతాయి అని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. కొత్తగూడెం పట్టణంలో పలు వార్డ్‌లోని పేద విద్యార్థులు మరియు పట్టణ పక్కన పలు గ్రామాలు ఈ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటారని , గ్రామాలకు కూడా ఉపయోగపడే ఏకైక స్కూలు కూలీలైన్ హై స్కూల్ అని ఈ స్కూల్ కు ప్రత్యేక నిధులు కేటాయించి నూతన స్కూల్ భవన



నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను బండారి కోరారు. సూర్య ప్యాలెస్‌ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో మున్సిపాలిటీ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ఆ నిర్మాణం వల్ల మున్సిపల్ కు ఆదాయం వస్తుందని, నిధులు సరిగా మంజూరు కాకపోవడం వల్ల ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణం చేపట్టడంలేదని, ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టిని కోరారు.

# మైనింగ్ ప్రాంతంలో భద్రతా చర్యలు అమలు చేయాలి

**- జెసిసి సమావేశంలో బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- మైనింగ్ ప్రాంతంలో భద్రతా చర్యలు అమలు చేయాలని బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి కోరారు. గురువారం ఏబికేఎంఎస్ (బిఎంఎస్) తరపున సీల్ ప్రధాన కార్యాలయం కోల్ కత్తా లో జరిగిన అపెక్స్ జెసిసి సమావేశంలో లక్ష్మారెడ్డి పలు అంశాలను లేవనెత్తారు. దీనిలో భాగంగా ఎన్ఈసిలో మూసివేసిన మరో గనిని త్వరలో తెరవాలని, గౌహతిలో ప్రస్తుతం ఉన్న భవనాన్ని పునరుద్ధరించి శిక్షణా సంస్థగా అభివృద్ధి చేయాలన్నారు. అన్ని గనుల్లో బోర్డర్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఓసిఎం లలో తేలికపాటి, భారీ వాహనాలకు వేర్వేరుగా రోడ్లు వేయాలన్నారు. కంపెనీ యంత్రాల మరమ్మత్తు, నిర్వహణపై దృష్టి పెట్టాలని, సేకరించిన భూమిలో ఎక్కువ భాగాన్ని



డిపార్ట్‌మెంటల్ కార్మికుల ఉత్పత్తికి ఉపయోగించాలన్నారు. అదేవిధంగా హెచ్ పిసి జీతం, కాంట్రాక్ట్ కార్మికులకు వార్షిక పిఎల్ఆర్ బోనస్, బయోమెట్రిక్ హాజరు, వారికి,వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు, సామాజిక భద్రత మొదలైనవి కల్పించాలన్నారు. అన్ని అనుబంధ కంపెనీలలో బహుళ-స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలని, రెఫరల్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ కల్పించాలని, అన్ని కంపెనీలలో సభ్యత్వ వెరిఫికేషన్, పారిశ్రామిక సంబంధాలు మొదలైన వాటి ఏకరూప వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. పర్యవేక్షక సిబ్బంది పదోన్నతికి సంబంధించిన విధానాన్ని ఏరియా స్థాయిలో కాకుండా కంపెనీ స్థాయిలో అభివృద్ధి చేయాలని, కరోనా సమయంలో మూసివేయబడిన అన్ని పాత హాలిడే హెూమ్‌లను పునరుద్ధరించాలన్నారు. అయోధ్య, వారణాసి, తిరుపతి, కన్యాకుమారి మొదలైన ధార్మిక ప్రదేశాలలో కొత్త హాలిడే హెూమ్‌లను తెరవాలని కోరారు.



# మహాబాద్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయండి

**- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బానోతు ఊక్లా.**

**- ఏఐకేఎంఎస్ గోడపత్రికల ఆవిష్కరణ.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 30 న మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లా పిలుపునిచ్చారు. గురువారం మిట్టపల్లి గ్రామం ఏఐకేఎంఎస్ కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతుకు నాటి నుండి నేటి వరకు పాలకులు తగు న్యాయం చేయడం లేదని, రైతులను ఇబ్బందుల్లోకి నెడుతున్నారఅన్నారు. దేశానికి రైతే వెన్నుముక అని పలుకుతూ ఆ వెన్నుముకను విరగగొడుతూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభం లోకి నేడుతున్నారని,అనేక ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, దేశంలో రైతు అనే వానికి భరోసా లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. బ్యాంకు రుణాలు అప్పుల బాధతో రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, వ్యవసాయాన్ని నమ్ముకొని కూలిచేసి జీవిస్తున్న ప్రజానీకం కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుబంధు తదితర రైతు సంక్షేమ పథకాలు పాలకులు హామీలకే పరిమితం చేశారని, రైతుబంధుతో రైతు బాగుపడింది లేదని తక్షణమే ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని,రైతు భరోసా పేరుతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా అందించాలని,కేంద్రంలో ఎన్డీఏ కూటమితో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గతంలో చేసిన రైతు వ్యతిరేక 4 నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత జరిగిన రైతు ఉద్యమాలను సమీక్షించుకొని నూతన భవిష్యత్ కార్యాచరణకై మహబూబాద్ పట్టణంలో ఈ నెల 30 న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని జయప్రదం చేయాలని ఈ కౌన్సిల్‌కు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతును తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు పునెం సమ్మన్న, నరసయ్య, తెల్లం రమేష్, కిన్నెర రామయ్య, సుక్కమ్మ, పునెం సుజాత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించాలి

**-ఏఐటియూసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయుటకు గురువారం విచ్చేయుచున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపుదల, పెండింగ్ లో ఉన్న ఇతర సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం సింగరేణి హాస్పిటల్ ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటుతున్నప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వీరి గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని విమర్శించారు. తక్షణమే వేతనాలను పెంచుటకు చర్యలు తీసుకోవాలని,పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి యాజమాన్యంకి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం చంద్రశేఖర్, సంజీవరావు,లక్ష్మి, అప్పారావు,రామకృష్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటిలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**- రాష్ట్ర మంత్రులకు మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి వినతి**







కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ రాష్ట్ర మంత్రులను కోరారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెం పురపాలక సంఘమునకు అమృత్ పథకం ద్వారా రూ. 124.48 కోట్ల నిధులతో మంజూరు కాబడిన మంచినీనిటి సరఫరా అభివృద్ధి పథకము శంఖుస్థాపన కార్యక్రమము విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక ,ప్రణాళిక, విద్యుత్ శాఖా మాత్యులు భట్టి విక్రమార్కని, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావులకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో స్వంత గృహములు లేని నిరు పేదలకు లాటరీ పద్ధతిన కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి యించి, వారికిఅప్పగించాలని కోరారు. మున్సిపాలిటిలో నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన 75.00 చ.గజాల ఖాళీ స్థలములో ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలు మంజూరు చేయించి వారికి మౌళిక సదుపాయాలు విద్యుత్, నీరు, డ్రెయిన్ లు ,రోడ్లు మొదలగు వసతులు కల్పించాలని పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో జి.ఓ. క్రమబద్ధీకరణ పట్టాల కొరకు తరఖాస్తూ చేసుకొని 25% సొమ్ము చెల్లించిన వారి పెండింగ్ దరఖాస్తులు పరిశీలించి వెంటనే పట్టాలు జారీ చేయుటకు చర్యలు తీసుకోవలసినది గా కోరుట జరిగినది. 4.నిరుపేద లబ్దిదారులకు రేషన్ కార్డులు,పెన్షన్ మంజూరు చేయించాలని కోరారు. పట్టణములోని 27వ వార్డు నందు ఇండోర్ స్టేడియంకు స్థలం కేటాయించబడి నిర్మాణము కొరకు డి.యమ్.యఫ్.నిధులు నుండి నిధులు మంజూరు కాబడియున్నవి, అట్టి నిర్మాణ పనులు ప్రారంబించి పూర్తి చేయుటకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశములు జారీ చేసి క్రీడాకారులకు ఉపయోపడేవిధంగా సహకరించాలని కోరారు. కొత్తగూడెం మున్సిపాలిటి నందు కమ్యూనిటి హాళ్ళు నిర్మాణము కొరకు నిధులు మంజూరు చేయాలని, పట్టణంలో జాతీయ రహదారి ఇరువైపులా సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేయాలని, పట్టణ కూలీలైన్ (రైతు బజార్)నందు నిర్మాణములో ఉన్నటు వంటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు గాను తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటి పరిధిలో ఉన్న సింగరేణి ఖాళీ స్థలాలు కొత్తగూడెం మున్సిపాలిటికి స్వాధీన పర్చుటకు తగిన చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలోని రామవరం పరిధిలో ఉన్నటువంటి (7) మున్సిపల్ వార్డుల యందు నివాసముంటున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆదర్శ మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆశ్రమంలో స్పోర్ట్స్ ఐటమ్ పంపిణ



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఆదర్శ మహిళా సేవా సంఘం ఫౌండర్ కంచర్ల విమల, కొత్తగూడెం తెల్లాకుల పద్మా ఆధ్వర్యంలో కొత్తగూడెం రైటర్ బస్తీలో ఉన్న సత్యసాయి ఆశ్రమంలో అవసర వస్తువులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు స్పోర్ట్స్ షాట్స్, బనీన్లు, టవల్స్, పుస్తకాలు పెన్నులు, ఫుడ్ ఐటమ్స్, వృద్ధులకు లుంగీలు, బిస్కెట్ ప్యాకెట్స్‌ను పాల్వంచ, కొత్తగూడెం ఆదర్శ మహిళా సేవా సంఘం సభ్యులు అందరూ కలిసి అందచేశారు.

## మాట ఇస్తే మడెం తిప్పని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు.

**– మండల కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు..**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ఎంతో గొప్ప రాజకీయ చరిత్ర కలిగిన, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట ఇస్తే మడెం తిప్పని నాయకుడిగా సుదీర్ఘంగా సేవలందిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు కోసం, ప్రాజెక్టు జలకళ కోసం ఎంతో కృషి చేసి నేడు రైతుల కళ్ళ ముందు ఉంచి రైతుల కాళ్ళను సీతారామ ప్రాజెక్టు నీళ్లతో కడుగుతానని నాడు చేసిన వాగ్దానాలను నిజం చేసి నేడు సీతారామ ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజమైన ప్రజా నాయకుడన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, అనుక్షణం తపించే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దమ్మపేట మండల వాసి అవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని ఖమ్మం ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం, రైతులను రాజు చేసే దిశలో పామాయిల్ పంట సాగును, అభివృద్ధి చేసి రైతుల కుటుంబాలలో ఆనందోత్సవాలు నింపిన మహామనిషి తుమ్మల అని కొనియాడారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలమై లక్షల ఎకరాల్లో పంటను సాగు చేసుకోవచ్చన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్న రైతుల పక్షపాతి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు..

## శౌరి ఇంటికి ఉప ముఖ్యమంత్రి భట్టి

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జినుగు బాల శౌరి ఇంటికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం వెళ్లి కలవడం జరిగింది. ఈ క్రమంలో బాల శౌరి కుటుంబస సభ్యులను కలిశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జ్, రోడ్లు భవనాల , సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అనేకమంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ,పాల్గొన్నారు.



## ఐ.టి.డి.ఎ మొబైల్ టీం ఆధ్వర్యంలో జాకారం గ్రామంలో వైద్య శిబిరం



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –ఎంసిహెచ్ మొబైల్ టీం ఆధ్వర్యంలో మండల పరిధిలోని జాకారం గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిహెచ్ మొబైల్ బృందం సందర్శించి, గర్భిణీ స్త్రీలకు, అనారోగ్యంతో ఉన్న ప్రజలకు అలాగే పాఠశాలలో ఉన్న విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాష మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మొబైల్ టీం ఐటిడిఏ వైద్యబృందం వైద్యులు కార్తిక్, సరితల కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. అంటు వ్యాదులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత పాటించాలని తద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానం ఏర్పడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మెరుపు దాడులు

**–అక్రమంగా నిలువ ఉంచిన 118 కేజీల బెల్లం,37 కేజీల పట్టిక ను స్వాధీనం**

**– ఎక్సైజ్ సీఐ జయశ్రీ**

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో బుధవారం రాత్రి ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ సిఐ జయశ్రీ తమ సిబ్బందితో మెరుపు దాడి చేసి భారీగా నిల్వ ఉంచిన నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం,పటిక ను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ జయశ్రీ దాడి చేసిన వివరాలను వెల్లడించారు. పడమట నరసాపురం గ్రామానికి చెందిన కొదుమూరి మల్లికార్జున రావు అనే వ్యక్తి ఇంట్లో 108 కేజీల బెల్లం, 35 కేజీల పటిక దొరికినట్లు పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన బానోతు లక్ష్మణ్ అనే వ్యక్తి వద్ద నుంచి 10 కేజీల బెల్లం ,2 కేజీల పట్టిక ఒక ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకున్నమని చెప్పారు. అక్రమంగా నాటు సారా కు ఉపయోగించే బెల్లం,పట్టికలను నిల్వ ఉంచిన కొదుమూరి మల్లికార్జున రావు ,బానోతు లక్ష్మణ్ పై కేసు నమోదు చేశామని తెలిపారు. నాటు సారా తయారు చేసే వారిని ఉపేక్షించేది లేదని ఎక్సైజ్ సీఐ జయశ్రీ హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుల్ రామారావు,ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం

**-రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది..**
**-భద్రాచలంలో గోదావరి వరదల ముంపు ప్రాంతాలని పరిశీలించిన మంత్రి**
**- నిర్మాణ దశలో ఉన్న గోదావరి కరకట్ట నిర్మాణంలో నాణ్యత లోపించరాదు**
**-రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**







భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) - కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం భద్రాచలంలో పర్యటించి గోదావరి పాత కరకట్ట, నిర్మాణ దశలో ఉన్న కొత్త కరకట్ట, ఇస్తా కాంప్లెక్స్ గోదావరి వరద ముంప్పు గురికానున్న లోతట్టు ప్రాంతాల లో పర్యటించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ,బడుగు బలహీన వర్గాల ప్రజలు రైతులు, యువత ,ఆడబిడ్డలు అందర్నీ దృష్టిలో ఉంచుకొని వారినిఅన్ని విధాల ఆదుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధితో ఉందన్నారు.రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి వారిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.గోదావరి వరదలు రానున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే గ్రామాలను వరద తాకిడికి గురికాకుండ ముప్పు ప్రాంతాలను గుర్తించి అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.గోదావరి వరదల ప్రభావం ఎంత మేరకు వస్తే గ్రామాలు ముంపునకు గురి అవుతాయని సంబంధిత సీఈని పూర్తి వివరాల అడిగి తెలుసుకున్నారు.. 33 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న కూనవరం రోడ్డులో గల కరకట్ట ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి నాసిరకము పనులు కాకుండ కరకట్ట నిర్మాణం పటిష్టంగా నాణ్యత కలిగి ఉండాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు.. ప్రతి ఏడాది గోదావరి వరదల ప్రభావంతో ఆదివాసి గిరిజన పల్లెలు ఇబ్బందులకు గురి కావడమే కాకుండా చాలా నష్టపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరకట్ట నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. వచ్చే ఏడాది ఆగస్టు నాటికి పూర్తి స్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని , దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో సీతారామ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ప్రాజెక్టు నిర్మాణానికి 24 కోట్లు శాంక్షన్ చేయడం జరిగిందని సుమారు రెండు లక్షల 70 వేల ఎకరాలకు నీరు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ఆ ప్రాజెక్టుని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకుండ కాలయాపన చేశారని, మన ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల వ్యవధిలో మూడు నెలలు పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలు ఉండడంతో పనులు నిలిపివేయాల్సి వచ్చిందని తెలిపారు.పేద ప్రజలు ఇబ్బందులు పడకుండ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడానికి ట్రయల్ రన్ ప్రారంభించామని అది విజయవంతం అయిందని దాదాపు 15 క్యూసెక్కుల నీరు విడుదల చేయనున్నామని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం నాలుగు పంపుల ద్వారా 104 కిలో మీటర్లు నీటి సరఫరాకు ప్రధాన కాలువలు పూర్తి చేశామని, ఈ కాలువకు ఏంకూరు వద్ద నాగార్జునసాగర్ కాలువకు అనుసంధానం చేయనున్నామని దీని ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 1.20 లక్షల ఎకరాలకు మొదటి విడతగా సాగునీరు అందించినట్లు తెలిపారు. వచ్చే మూడు సంవత్సరాలలో విడుత ల వారీగా సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తిచేసి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆరు పాయింట్ 74 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఆయన తెలియజేశారు.గోదావరి కరకట్ట పక్కన ఉన్న విస్తా కాంప్లెక్స్ దగ్గరలోని పంపింగ్ స్లోయిస్ పాయింట్ను పరిశీలించిన మంత్రి వరద ఎక్కువైనప్పుడు ఎన్ని క్యూసెక్కుల నీరు గోదావరిలోకి విడుదల చేస్తారని సి ఈ శ్రీనివాస్ రావు ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్ద మోటర్ల ద్వారా పర్మినెంట్గా నీటిని తోడి గోదావరిలోకి పంపే విధముగా చూడాలని గేట్లు కూడా నిర్మాణం చేపట్టాలని వర్షాకాలం సీజన్ అనంతరం దీనికి సంబంధించిన పనులు ప్రారంభించాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు గోదావరి వరదలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా అధికారులు సూచించిన ప్రకారము వరద తాకిడి రాకముందే అధికారులు చూపిన ప్రదేశాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించారు.అధికారులు సమన్వయముతో పనిచేయ్యాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో సౌకర్యాలు ఏర్పాటు చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, అశ్వరావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, సి ఈ శ్రీనివాసరావు, ఈ ఈ రాంప్రసాద్ ,డి ఈ మస్తాన్ రావు, ఏఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ సెటిల్మెంట్‌లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు తెలిపారు. గురువారం కొత్తగూడెం ఏరియాలో జిఎం ఆఫీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎం.కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ అధ్యక్షతన సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్ట్రైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిఎం ఎం.షాలేంరాజు ముఖ్యఅతిథిగా, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ప్రతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అదికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేందర్ బాబులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. తొలుత అసిస్టెంట్ రీజనల్ కమిషనర్ నుండి ప్రమోషన్ పై రీజనల్ కమిషనర్‌గా పదవోన్నతి పొందిన సందర్భంగా కమిషనర్‌కు ఏరియా జనరల్ మేనేజర్ పుష్పగుచ్చంతో, శాలువాతో సన్మానించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారంతో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ సెటిల్మెంట్‌లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఏరియా నందు ఉన్న ఎటువంటి కారణాల చేతనైన పరిష్కారం/ సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎం పిఎఫ్ కార్యాలయం నందు సంప్రదించి వారి సేవలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్, సీఎంపిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు, సంబంధిత సిబ్బందితో చర్చించారు. నూతనంగా ప్రవేశపెట్టిన సి-కెర్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో చేయాలని అలా ప్రాసెస్ చేస్తునప్పుడు వస్తున్నా అవాంతరాలను గురించి చర్చించారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ రిఫండ్, పెన్షన్ అమౌంట్ ను త్వరితగతిన వారి యొక్క బ్యాంకులలో క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను, సూచనలను సీఎంపిఎఫ్ కమిషనర్ సూచించారు. కొత్త సీఎంపిఎఫ్ నామినేషన్ పత్రాలను మార్చడం జరిగినదని, మార్చిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఉద్యోగులకు అందజేయాలన్నారు. ఎవరైనా మార్చుకొని వారు ఉంటే వారు విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి యొక్క సీఎంపిఎఫ్ క్లైమ్ ను సి-కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపే ముందు వారియొక్క వివరములను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో పొందుపరచి పంపాలని అలాగే ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచవలనని, దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించినట్లయితే వారి యొక్క నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) కే.హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి.శివకేశవరావు, కొత్తగూడెం ఏరియా, సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అదికారి చిరంజీవి, సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, డివైపిఎం ఎం.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే.దేవదాస్, విజయసందీప్, వి.అజయ్, ఆఫీసు సిబ్బంది సీనియర్ ఆసిస్టంట్ వి.వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్, డిపార్ట్మెంట్ సంబందిత క్లారికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

**- ప్రజాపంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - ఆదివాసి ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదివాసుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలస ఆదివాసీలు ఏళ్ల తరబడిగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నద ని ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం వారికి హక్కులు ఇస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని దుయ్యబట్టారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న వలస ఆదివాసీలకు నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి పిల్లల చదువుల కోసం అవసరమైన కులధృవీకరణ ఆదాయ ధ్రువీకరణ పత్రాలను, రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వారు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు హక్కు పత్రాలను ఇవ్వాలని ఆయన కోరారు. వలస ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం జూలై ఒకటో తారీఖున జరుగుతున్న చలో భద్రాచలం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు యదలపల్లి ఆజాద్, దులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, డివిజన్ నాయకులు గుగులోతు రామచందర్ రాజశేఖర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించండి

**- పర్యావరణ ప్రేమికులు, ప్రకృతి వైద్యులు డాక్టర్ కృష్ణయ్య**

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - అత్యధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రత ల నుండి పర్యావరణ కాలుష్యం నుండి మనల్ని మనం రక్షించుకోవాలి అంటే విరివిగా మొక్కలు నాటలని పర్యావరణ ప్రేమికులు, ప్రకృతి వైద్యులు శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ అధ్యాపకులు డాక్టర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో డాక్టర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని, భావితరాలకు మనం ఇచ్చే అతిపెద్ద కానుక ఇదేనని అన్నారు. అడవులను మనం సంరక్షించుకోకపోవడం వల్ల వివిధ రకాల జంతు, జీవరాశులు, పక్షులు కనుమరుగుతున్నాయని, రానున్న రోజుల్లో తీవ్ర అనర్థాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. దాని నుంచి మనము భవిష్యత్తురాలు రక్షణ పొందాలంటే ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు పిల్లలమర్రి పిచ్చయ్య, కాలేజీ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి సామాజిక సేవకులు లగడపాటి రమేష్ చంద్, విద్యార్థులు పాల్గొన్నారు.



